క్లుప్తంగా

'రైతు బంధు' దరఖాస్తు గడువు పొడిగింపు

ఖమ్మంరూరల్: ప్రభుత్వం రైతు బంధు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించినట్లు ఏఓ వి.నాగేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3తో గడువు ముగిసినప్పటికీ దర ఖాస్తు చేసుకోని వారికోసం 7 వరకు పొడిగిం చినట్లు చెప్పారు. రైతులు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకం తదితర వివరాలతో పూర్తి చేసిన రైతు బంధు దరఖాస్తు ఫారం తీసుకొని వ్యవసాయ విస్తర్ణాధికారు లకు ఇవ్వాలని సూచించారు.

మొక్కలు అందజేత

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 26వ డివిజన్‌లో హరితహారంలో భాగంగా మంగళ వారం మేయర్ పునుకొల్లు నీరజ ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ.. బుధవారం నుంచి అన్ని డివిజన్‌లలో మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్య క్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మా యిగూడెంలో రూ.10 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో ప్రజలం దరూ భాగస్వాములు కావాలన్నారు.

సీట్ల పెంపుపై డీఎంఏ హర్షం



పాలాభిషేకం చేస్తున్న డీఎంఏ డైరెక్టర్లు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 15శాతం మెడికల్ సీట్లు పెంచడం హర్షణీయమని డాక్టర్స్ మెడికల్ అకాడమీ(డీఎంఏ) డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ తెలిపారు. పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లా డుతూ గతంలో సీట్ల విషయంపై మంత్రులను కలిసి విన్నవించామని చెప్పారు. సీట్ల పెంపు తో సుమారు 400మంది విద్యార్థులకు లబ్ధి జరుగుతుందని తెలిపారు.

అప్రమత్తత అవసరం

తిరుమలాయపాలెం: ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ వరాల శ్రీనివాస్ అన్నారు. మం గళవారం రాత్రి మండలంలోని చంద్రుతండా లో మూఢనమ్మకాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలను జాగృతం చేసేందుకు నిర్వహించిన పోలీస్ కళాజాతాలో ఆయన మాట్లాడారు. ఎస్ఐతో పాటు ఏఎస్ఐ రాఘవయ్య మాట్లా డుతూ.. ఆన్‌లైన్‌లో ఫేక్ మెసేజ్‌లు, లింక్‌లు ఓపెన్ చేసి మోసపోవద్దని, గ్రామాల్లో అప రిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మం చానాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఖమ్మంరూరల్: దంపతుల వ్యక్తిగత జీవితానికి భంగం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని తల్లంపాడుకు చెందిన ఓ వ్యక్తి సోమవారం రాత్రి తన భార్యతో ఉన్న సమయాన అదే గ్రామానికి చెందిన తోటమల్ల ఉపేందర్ కిటికి లో నుండి చూస్తున్నాడు. ఈ విషయాన్ని గమ నించిన ఇంటి యజమాని బయటకు వచ్చే లోగా పారిపోయాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

లాటరీ పద్ధతిలో దివ్యాంగుల రుణాలు..



లాటరీ తీయిస్తున్న ఎంపీడీఓ జమలారెడ్డి

నేలకొండపల్లి: 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను దివ్యాంగుల రుణాల కోసం లబ్ధిదారు లను ఎంపిక చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.50 వేల యూనిట్ పొందుటకు మండలం నుంచి 48 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు లాటరీ ద్వారా ముగ్గురిని ఎంపిక చేశారు. చివరగా ఎంపికైన ముగ్గురిలో ఒకరిని ఖమ్మం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఎంపిక చేయనున్నారు. ఈ కార్య క్రమంలో కమిటీ ప్రతినిధులు, ఐసీడీఎస్ తిరు మలాయపాలెం ప్రాజెక్ట్ సీడీపీఓ బాలా త్రిపుర సుందరి, ఎంపీడీఓ కె. జమలారెడ్డి, ఐకేపీ ఏపీ ఎం అశోక్‌రాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. వంట వండలేం

మారిన విద్యార్థుల మధ్యాహ్న భోజన మెనూ

- మెనూకు తగిన పైకం చెల్లించని ప్రభుత్వం
- అప్పులు చేసి వంట చేయాల్సి వస్తోందని నిర్వాహకుల ఆవేదన
- రూ.లక్షల్లో పెండింగ్ బిల్లులు
- కష్టాల కడలిలో నెట్టుకొస్తున్న వైనం
- అటకెక్కిన గౌరవ వేతనం పెంపు ప్రకటన





వీ.వీ.పాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు (ఇన్‌సెట్) కట్టెల పొయ్యి మీద వంట చేస్తున్న మహిళ

రఘునాథపాలెం: గిన్నెలో అన్నం తరగొద్దు.. పిల్లాడు మాత్రం దొడ్డుగా ఉండాలి.. అన్న చందం గా ఉంది మన రాష్ట్ర ప్రభుత్వ తీరు. ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం అందించే భోజనం పౌష్టికాహారంతో కూడినదై ఉండాలని మెనూలో మార్పులు చేస్తున్నారే తప్ప దానికి అను గుణంగా వంట నిర్వాహకులకు పైకం చెల్లించడం లేదు. అష్టకష్టాలు పడుతూ.. అప్పులు చేసి మరీ విద్యార్థుల కడుపులు నింపుతుంటే.. నిర్వాహకులకు మాత్రం గిట్టుబాటు కాక కడుపు మాడ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.

కట్టెల పొయ్యి మీదే వంటంతా..

పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.45 చొప్పున, 6 నుంచి 10వ తర గతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8.17 చొప్పున ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చెల్లిస్తుంది. కాగా, ప్రతీ ఏడాది మధ్యాహ్న భోజన మెనూలో మార్పులు చేర్పులు చేస్తున్నారే తప్ప పెరిగిన ధరలకు అనుగు ణంగా మాత్రం పైకం చెల్లించడం లేదు. నిత్యావసర ధరలతో పాటు గుడ్డు ధర గణనీయంగా పెరిగి నా ప్రభుత్వం స్పందించడంలేదని నిర్వాహ కులు వాపోతున్నారు. విద్యార్థుల హాజరు ప్రకారం.. ప్రతినెలా అయ్యే బిల్లులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పైఅధికారులకు పంపినా.. పైకం సకాలంలో అందడం లేదు. దీంతో వంట చేయడం తలకుమించిన భారం అవుతుందని నిర్వాహకులు వంట తయారు చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు.

పెండింగ్ బిల్లులు బోలెడు..

వారంలో కనీసం మూడు రోజుల పాటు అందించే కోడి గుడ్డు బిల్లులు రాక ఏడాదవుతోంది. విద్యార్థు లు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో రూ.లక్షల్లో బిల్లు లు రావాల్సి ఉంది. దీంతో నిర్వాహకులకు సకాలం లో గుడ్లు పంపిణీదారులు, సరుకులు అందించే వారికి డబ్బులు చెల్లించకపోవడంతో వారు కూడా అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం గుడ్డు ధర రూ.5 చెల్లిస్తుంటే.. మార్కెట్‌లో మాత్రం రూ.5.5 నుంచి ఆపైగానే ఉంటుందని, గుడ్ల ఉత్ప త్తి తగ్గితే ఇంకా రూ.6 నుంచి రూ.7 వరకు ధర పలుకుతోందని నిర్వాహకులు చెబుతున్నారు.

గిట్టుబాటు కాని వంట దండగా..

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలంటే ప్రభు త్వం అందించే డబ్బులు గిట్టుబాటు కావడంలేని నిర్వాహకులు చెబుతున్నారు. కట్టెల పొయ్యి మీద కళ్లు మండినా వంట చేసి పెడుతుంటే.. గిట్టుబాటు కాని వంట ఎందుకు దండగా.. కూలికి పోతే నయ మని నిర్వాహకులు వాపోతున్నారు. గతంలో ఏదో ఒక కూర లేకపోతే గుడ్డు, రసం మెనూ ద్వారా భోజనం అందించే వారు. ఇప్పుడు మాత్రం పోషక విలువలతో కూడిన ఆహారం అంటూ ప్రతి రోజు ఏదో ఒక మిశ్రమ కూరగాయలతో పాటు సాం బారు, ఆకుకూరలు, పప్పు, వెజిటబుల్ బిర్యాని అంటూ కొత్త మెనూ తీసుకురావడంతో తలకు మిం చిన భారంగా మారిందని చెబుతున్నారు.

గౌరవం లేని పనిలా జీవనం..

మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు ప్రతి నెలా ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం రూ.వెయ్యి నుంచి రూ.3 వేలు పెంచుతున్నట్లు ప్రక టన చేసి ఏడాది కావొస్తోంది. వేతనం పెంచకపోవ డంతో గౌరవం లేని పనిగా తమ జీవనం మారిం దంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు తమ బాధలను గుర్తించి గౌరవ వేతనం పెంచడం తో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా సరుకుల ధరలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

కూలికి పోతే నయం..

మండలంలోని వీవీపాలెంలోని హైస్కూల్‌లో 200 మందికి పైగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తయారు చేస్తుంటారు. వారికి అం దించే కోడి గుడ్లకు సంబంధించిన బిల్లులు సుమారు రూ.2లక్షల పైమాటే. ఇక అప్పులు చేయలేమని, తమ వంట బిల్లులు ఇస్తే కూలికి పోయి జీవనం సాగిస్తామని నిర్వాహకులు వాపోతున్నారు. దీంతో పాఠశాల హెచ్‌ఎం వారిని బ్రతిమిలాడి కొత్త వారు వచ్చే వరకు వంట చేయని సర్దిచెపుతూ కాలం వెల్లదీసు కొస్తున్నారు.

మెనూ ప్రకారం ధరలు పెంచాలి..



వంట తయారీలో ప్రభుత్వం మార్పులు చేస్తున్న మెనూ ప్రకారం ధరలు చెల్లించాలి. ధరలు పెంచకుండా ఏడాదికో మెనూ తెస్తుంటే తాము వం టలు చేసి అప్పులు పాలవుతున్నాం. మాకు అం దాల్సిన బిల్లులు మాత్రం చెల్లించకుండా మెనూలో మార్పులు చేసి విద్యార్థుల కడుపులు నింపుతూ.. మా కడుపులు మాడుస్తున్నారు.

– చీటి సరోజని, వంట నిర్వాహకురాలు

అప్పులు చేయాల్సి వస్తోంది..



కోడి గుడ్లకు సంబంధించిన పైకం ఏడాది నుంచి పెండింగ్ లో ఉంది. దీనికి తోడు వంట బిల్లులు సకాలంతో రావడం లేదు. దీంతో తాము అప్పులు చేసి వంట చేయాల్సి వస్తోంది. ఒక్క గుడ్ల బిల్లులే రూ.2లక్షల పైగా పెండింగ్‌లో ఉంది. ఇలాంటి పరిస్థితిల్లో మే వంట చేయలేమని ఈ నెల నుంచి బంద్ చేస్తామని చెప్పాం.

– చిర్రా లింగమ్మ, వంట నిర్వాహకురాలు

బ్రతిమిలాడి చేయిస్తున్నాం..



బిల్లులు రాక వంట బంద్ చేస్తా మంటున్నారు. కొత్త వారు వచ్చే వరకు చేయమని బ్రతిమి లాడి వంట చేయిస్తున్నాం. కొత్త మెనూ ప్రకారం వంట తయారీ జరుగుతోంది. నిర్వాహకులు నిరాకరణపై ఉన్నతాధికారులకు వివరించాం. పెంచిన గౌరవ వేతనం ఎప్పటి నుంచి ఇస్తారని ఒత్తిడి చేస్తున్నారు. ఏం చెప్పాలో అర్థం కావడం లేదు.

– శ్రీదేవి, వీ.వీ.పాలెం, హెచ్‌ఎం

పూర్తయిన ప్యాచ్ పనులు..



బ్యాంక్ కాలనీలో పూర్తయిన ప్యాచ్ పనులు

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంమయూరిసెంటర్: నగ రంలోని బ్యాంక్ కాలనీ, నిజాం పేట ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లకు కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా చేసిన ప్యాచ్ పనులు గుంత లుగా ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఈ అంశా న్ని సాక్షి దినపత్రికలో ఈ నెల ఒకటవ తేదీన 'ఇదం డీ కాంట్రాక్టర్ల తీరు'.. అనే శీర్షికతో అంతర్గత రోడ్లు దెబ్బతిన్న పరిస్థితి, కాంట్రాక్టర్ల పనితీరుపై ప్రచు రితమైంది. దీనికి స్పందించిన అధికారులు కాం ట్రాక్టర్లతో ప్యాచ్ పనులు మరోసారి సిమెంట్‌తో చేయించారు.

ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

కూసుమంచి: కూసుమంచి, పాలేరు, నాయకన్‌గూ డెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం కందాల ఫౌండేషన్ ఆధ్వర్యాన ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, విజయమ్మ దంపతులు భోజన ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అంతేకాక కూసుమం చిలోని హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశా రు. అనంతరం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయాన్ని అందించారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు..

ఖమ్మంఅర్బన్: నగరంలో బాలాజీనగర్, వేణు గోపాలనగర్, రఘునాథపాలెం మండలం కామం చికల్లు, ముత్యాలగూడెం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికీ మూడు రాత పుస్తకాలు చొప్పున వాసిరెడ్డి సేవా సమితి అధ్యక్షుడు వాసిరెడ్డి సుబ్బారావు, రామసీత ఆధ్వర్యాన మంగళవారం పంపిణీ చేశారు. సభ్యులు వెంకటేశ్వరరావు, నాగేశ్వ రరావు, అర్జునరావు, రాధాకృష్ణ, ప్రాథమిక పాఠశా లల పర్యవేక్షకుడు మల్లెంపాటి శంకరావు, హెచ్‌ఎం లు సృజన, గోపాలస్వామి, అరుణాకర్, అనిత, తిరుపతిరావు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే యూనిఫాం సివిల్ కోడ్..



సమావేశంలో మాట్లాడుతున్న సలాం

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో ఎన్నికల వాతావరణం రాగానే కేంద్రంలోని బీజేపీకి యూనిఫాం సివిల్ కోడ్ గుర్తుకొచ్చేదని తన్జీం-ఏ-ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలాం అన్నారు. మంగళవారం నగరంలోని నిజాంపేటలో జరిగిన సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని తొమ్మిదేళ్లుగా పాలిస్తున్న మోదీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ వచ్చిందన్నారు. ధరల పెరుగుదలతో నిత్యవసరాలు కొనుగోలు చేయలేక నేడు దేశంలో సామాన్యులు జీవించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. బీజేపీ విధా నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి యనాలి సాంబశివరెడ్డి, నిజాంపేట్ యాకుబ్, ఎండీ రెహ మాన్, ఎస్‌కె.రెహమాన్, ఎస్‌కె జహింగీర్, ఎస్‌డీ సాందుసాబ్, అర్షద్, ఖలీల్, మహబూబ్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: మండలంలోని జల గంనగర్‌లోని మైనార్టీ పాఠశాలలో ఈ నెల 6వ తేదీన(గురువారం) క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపికలు చేయబడతాయని ఎంఈఓ శ్యాంసన్ మంగళవారం తెలిపారు. పాఠశాలలో క్రీడలతో పాటు నాణ్యమైన విద్య, వసతి ఉంటుందని, ఎం తోమంది స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలను సైతం సాధించారని పేర్కొన్నారు. అదేవిధంగా నేలకొండపల్లి తెలంగాణ క్రీడా పాఠ శాలలో 4, 5 తరగతిలో ప్రవేశం కోసం ఎంపికలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి బి.రాములు తెలిపారు. మంగళవారం ఎంఆర్‌సీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ తరగతి నుంచి ఇద్దరిద్దరు బాలురు, బాలికల చొప్పున మొత్తం 8 మందిని తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: ఈ నెల 8,9,10 తేదీల్లో హైదరాబాద్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ జాతీయ స్థాయి వర్క్‌షాప్‌కు సంబంధిం చిన వాల్ పోస్టర్లను ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్ ఆవిష్కరించారు. మం గళవారం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆవిష్క రించాక మాట్లాడారు. అలాగే ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లా డుతూ.. రాష్ట్రంలోని నిరుద్యోగ అంశంపై ఉపాధి కల్పించే వారికే రానున్న ఎన్నికల్లో ఓటు అనే నినాదం తో యువతను చైతన్యపర్చనున్నట్లు తెలిపారు. సం ఘ జిల్లా ఉపాధ్యక్షులు గణపారపు ఉపేందర్, ఉసి కెల రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, బత్తిని కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారత యాదవ సమితి ఆధ్వర్యాన..

ఖమ్మం మామిళ్లగూడెం: దేవుళ్ల రూపాలలో ఉన్న మానవుల విగ్రహాలను నిషేధించాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నాగేష్‌యా దవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్, జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. మం గళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీకృష్ణుడి అపహాస్యం చేస్తూ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దీనికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. యాదవసంఘ నాయకులు లిక్కి కృష్ణారావు, సంతోష్, బొల్లిని నాగరాజు యాదవ్, నానియాదవ్, రవి, కోటేశ్వరావు, వీరబాబు, ఉద య్, రామారావు, అప్పారావు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కేంద్ర సంఘానికి వినతి

ఖమ్మం సహకారనగర్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులకు సంబంధించిన ఫేస్ యాప్ నుం చి మినహాయింపు ఇవ్వాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్‌లు టీఎన్జీవోస్ కేంద్ర సంఘానికి మం గళవారం విన్నవించారు. హైదరాబాద్‌లో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, కార్యదర్శి మారం జగదీష్‌లకు వినతిప త్రం సమర్పించాక అఫ్జల్‌హసన్ మాట్లాడారు. విద్యాశాఖ, వైద్యశాఖకు సంబంధించిన ఉన్నతాధి కారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎండీ నజీర్, నందగిరి శ్రీను, జీఎస్ ప్రసా దరావు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: ఆర్‌బీఐ సూచనల మేరకు ఆర్థిక అక్షరాస్యతలో భాగంగా మంగళవారం నగ రంలోని నయాబజార్ పాఠశాలలో జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విద్యార్థులు వి.ఈశ్వర్‌తేజ, పి.వర్షిత్‌లు జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారని నగరంలోని ఎన్నెస్పీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శంకర్‌రావు తెలిపారు. వీరు ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారని పేర్కొంటూ అభినందించారు.

స్వీపర్ల గోడు పట్టించుకోని ప్రభుత్వం

నేలకొండపల్లి: తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడుతాయని ఆశించాం.. కానీ ఏళ్ల తరబడి వెట్టి చాకిరి చేస్తున్న స్వీపర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ ఇమామ్ ఖాదర్ ఆరోపిం చారు. నేలకొండపల్లిలో కొనసాగుతున్న స్వీపర్ల సమ్మె శిబిరంలో విలేకరులతో ఆయన మాట్లా డారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం.. రూ.18 వేలు వేతనాలు అందించాలని, జీఓ నంబర్ 45 ప్రకారం.. విధుల్లో నుంచి తొలిగించిన వారిని తీసు కోవాలని లేదా రూ. 10 లక్షలు పరిహారం, రూ.10 వేల పింఛన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.భిక్షం, రాము లు, బాల్యా, సుక్యా తదితరులు పాల్గొన్నారు.

రన్నర్‌కు 'వాకర్స్' చేయూత



లాల్‌పాషాకు నగదు అందజేస్తున్న క్లబ్ బాధ్యులు

ఖమ్మం స్పోర్ట్స్: రాష్ట్ర, జాతీయస్థాయిలో ఫాస్టెస్ట్ రన్నర్‌గా గుర్తింపు పొందిన ఎస్.కె.లాల్‌పాషాకు సర్దార్ పటేల్‌స్టేడియంలో వాకర్స్ రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యాన రూ.15వేల ఆర్థిక సాయం చేసి క్రీడలను ప్రోత్సాహించడం లో మేము ముందుంటున్నామని నిరూపిం చుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే జూనియర్స్ విభాగంలో నంబర్‌వన్‌గా నిలుస్తున్నా ఎస్.కె.లాల్ పాషా మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాంక్షించారు. ఈమేరకు క్లబ్ నిర్వాహ కులు తహసీల్దార్లు దారా ప్రసాద్, తూమాటి శ్రీనివాస్, గండమాల శ్రీనివాస్, డీఎస్పీ ఫైర్ దీప్తి, దామల వేణు, పోలీస్ కానిస్టేబుల్స్ రాజు, రామకృష్ణ, హరిష్ పాటి ఇబ్రమీం, బి.వెంకటేశ్వర్లు, అథ్లెటిక్స్ కోచ్ ఎం.డీ.గౌస్ తదితరులు అభినందించారు.

రైతుకు రూ.25 వేలు..

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడులో సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో బాణసంచా కాలుస్తుండగా గ్రామానికి చెందిన రైతు వరిగడ్డి వామికి ప్రమాదవశాత్తు నిప్పు అంటు కుని దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు మం గళవారం సదరు బాధిత రైతును పరామర్శించి రూ. 25వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ.శివశంకర్ రెడ్డి, నాయకులు కుమ్మరి అంబేడ్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి..

నేలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన దివ్యాంగురాలు విజయకుమారి సర్జరీ కోసం తిరుపతి వెళ్తున్న సందర్భంగా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యాన ఆర్థిక సాయం అం దించారు. సేకరించిన విరాళాలను మంగళ వారం సమితి చైర్మన్ పీ.వీ.చలమయ్య బాధి తురాలికి అందించారు.

పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యాన..

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ లో మంగళవారం మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకురాలు లకావత్ లక్ష్మి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పువ్వాడ ఫౌండేషన్ తరఫున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ భూక్యా లక్ష్మణ్‌నాయక్‌తో పాటు నాయకులు రవికిరణ్, రామునాయక్, రమేష్, తేజావత్ శంకర్, లాలూ, భిక్షం, సైదు లు, తేజావత్ రాము పాల్గొన్నారు.

గంగారాం మృతికి సంతాపం

ఖమ్మంమయూరిసెంటర్: శాసనమండలి సభ్యుడు ఎల్.రమణ తండ్రి గంగారాం మృతి పట్ల మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు వేర్వేరుగా సంతాపం ప్రకటించారు. మృతుడి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి, గంగారాం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి



దరఖాస్తులు పరిశీలిస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటూ.. స్థలం రెగ్యులరైజ్ కోసం జీఓ 58 కింద చేసుకున్న దరఖాస్తులను కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. మంగళవారం నగ రంలోని రమణగుట్ట ప్రాంతంలో పర్యటించి జీఓ 58 దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్న తీరును పర్యవేక్షించారు. స్వయంగా కమిషనర్ దర ఖాస్తులను, వాటికి జత చేసిన పత్రాలు, ఆ స్థలం లో ఉంటున్న వారిని విచారిస్తూ పరిశీలించారు. దర ఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, బిల్లు కలెక్టర్లు పాల్గొన్నారు.

కమిషనర్‌కు ఫిర్యాదులు..

ఖమ్మంమయూరిసెంటర్: నగర పాలకసంస్థలో బిల్లుల విషయమై అధికారి, కాంట్రాక్టర్లు ఒకరిపై ఒకరు కమిషనర్‌కు ఫిర్యాదు చేసుకున్న ఘటన కేఎంసీలో చర్చకు దారితీసింది. బిల్లులపై సం తకం చేయించుకునేందుకు అధికారి వద్దకు కాం ట్రాక్టర్‌కు వాటిల్లో కొన్ని పత్రాలు లేవని, వాటిని జతపరిచిన తర్వాతే సంతకం పెడతానని చెప్పి నట్లు తెలిసింది. దీంతో కాంట్రాక్టర్లు మంగళ వారం కమిషనర్ ఆదర్శ్ సురభికి అధికారిపై ఫిర్యాదు చేయగా.. సదరు అధికారి కూడా కమిష నర్‌కు తనపై కాంట్రాక్టర్లు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు చెప్పుకున్నాడని తెలిసింది. కాగా, అధికారి తీరుపై కమిషనర్ మందలించినట్లు తెలిసింది. ఈ విషయమై కమిషనర్‌ను వివరణ కోరగా.. కాంట్రాక్టర్ అధికారిపై తనకు ఫిర్యాదు చేశాడని, దానిని పరిశీలిస్తానని చెప్పారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

తిరుమలాయపాలెం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యాన మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వీరన్న మాట్లాడుతూ.. సమస్యలపై ఈ నెల 10, 11, 12వ తేదీల్లో సమ్మె నిర్వహిస్తున్నట్లు నోటీస్ అందిం చారు. ప్రభుత్వం దిగిరాకపోతే 13 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కార్మికులు పద్మ, కాశమ్మ, రాంబాయి, వినోద, కత్తుల ప్రమీల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

నేలకొండపల్లి: రాష్ట్రంలో కొనసాగుతున్న బీఆర్‌ఎస్ అవినీతి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చెరు వుమాధారంలో కాంగ్రెస్‌కు మద్దతు కోరుతూ నిర్వ హించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అందుకు బీఆర్‌ఎస్ వైఫల్యాలను కాంగ్రె స్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుక్కల హనుమంతరావు, గఫార్, సూరేపల్లి నాగేశ్వరరావు, సఫియా, బండారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాటయోధుడు 'అల్లూరి'

ఖమ్మం మామిళ్లగూడెం: స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజాసంఘాల చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావు అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నగ రంలోని ఆ సంఘ కార్యాలయంలో మంగళవారం సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కోకన్వీనర్ పద్మాచారి, మస్తాన్, హనుమంతరావు, సోమరాజ్, శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, దాసరి శ్రీనివాస్, ప్రభాకర్, ఆంజనేయులు, గోపాల, రామారావు పాల్గొన్నారు.

వెంచర్ వద్ద కొనుగోలుదారుల ఆందోళన

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువులో గల ఓ వెంచర్‌లో ప్లాట్లు కొన్నవారు రిజిస్ట్రేషన్ చేయించు కున్నా.. నేటికి ప్లాట్లు కేటాయించలేదని ఆరోపిస్తూ మంగళవారం ఆందోళనకు దిగారు. అంతేకాక వెం చర్ కోసం రైతుల వద్ద కొన్న భూములకు సైతం నిర్వాహకులు డబ్బులు చెల్లించకపోవడంతో ఆయా రైతులు తమ భూములను దున్నేందుకు సిద్ధమయి నట్లు తెలిసింది. కాగా ఆందోళనకారులు పోలీసు లను ఆశ్రయించడంతో వారు వెంచర్ నిర్వాహకుల తో మాట్లాడగా.. కొంత సమయం ఇవ్వాలని కోరారు. పోలీసుల హామీ మేరకు ఆందోళనకారు లు వెనుదిరిగారు.

కొమరయ్య త్యాగాలు స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ పోరాటం తొలితరం నాయకుడు దొడ్డి కొమరయ్యకు పలువురు ఘన నివాళులర్పించారు. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసి అమరు డయ్యాడని, ఆయన చేసిన త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు ఆయన సేవలు కొనియాడారు. కొమరయ్య ఆశయ సాధ నకు కృషి చేయాలని కోరారు.



తిరుమలాయపాలెం: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

–సాక్షి నెట్‌వర్క్